మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక కృషి

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి
- అధికారులు బాధ్యతతో పనిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, జనవరి 31: తాండూరు మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న తెలిపారు. తాండూరు మున్సిపల్ సమావేశం బుధవారం సాదాసీదాగా జరిగింది. ఎజెండాలో 28 అంశాలను ప్రవేశ పెట్టగా 2 మినహా అన్ని అంశాలను ఆమోదించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న అధ్యక్షతన, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కౌన్సిలర్లు వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలు తెలుపుతూ.. పట్టణాభివృద్ధికి సలహాలు, సూచనలు చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటి సారి మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని మున్సిపల్ పాలక వర్గం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూరు మున్సిపల్ అభివృద్ధికి, ప్రజా సమస్యలను నెరవేర్చడానికి ఏమి చేయాలో ఆలోచించాలన్నారు. పార్టీలకు అతీంగా పాలన చేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. నిలిచిన అభివృద్ధి పనులను సవ్యంగా సాగేందుకు సహకరించాలని కోరారు. కౌన్సిలర్లు ప్రజల్లో ఉంటు వార్డుల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలన్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల్లో ఉన్న ప్రజలందరూ తమకు సమానమేనని తెలిపారు. అధికారులు కూడా నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం జరిగిన చర్యలు తప్పవన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ.. ఇప్పటి నుంచి అందరం ఐక్యంగా ఉంటూ తాండూరు మున్సిపల్ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ షఫిఉల్లా, మేనేజర్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ దీప, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్లు, కౌన్సిలర్లు కోప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

గ్రామాలకు ప్రత్యేకాధికారులు

నేటితో ముగియనున్న సర్పంచ్‌ల పదవీ కాలం

పెండ్లిమడుగు గ్రామ పంచాయతీ కార్యాలయం

వికారాబాద్, జనవరి 31 : వికారాబాద్ మండలంలోని 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో నారాయణపూర్ మినహా 20 గ్రామాల్లో గతంలో సర్పంచ్‌ల ఎన్నికలు జరిగాయి. ఫిబ్రవరి 1తో సర్పంచ్‌ల పదవీ కాలం ఐదేండ్లు పూర్తి కానున్నది. ఆయా గ్రామాలకు వికారాబాద్ మండలంలోని ఆయా శాఖలకు చెందిన అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకరావాల్సి ఉంటుంది. కొత్త సర్పంచ్‌లు కొలువు దీరే వరకు ప్రత్యేకాధికారుల పాలన కొనసా గనున్నది. మండలంలోని అత్తెల్లి గ్రామానికి ప్రత్యేకాధికారిగా ఏపీవో వై.శ్రీను, బురాన్‌పల్లికి శ్రీనివాస్, ధ్యాచారం గ్రామానికి ఎంఈవో బాబుసింగ్, గోదుమగూడకు మండల సర్వేయర్ మహేందర్, కొట్టిముక్కలకు తహసీల్దార్ లక్ష్మీనారాయణ, కామరెడ్డిగూడకు ఉద్యానవన శాఖ అధికారి అర్చన, కొటాలగూడకు ఆర్‌ఐ (రెవెన్యూ) సురేశ్, మదన్‌పల్లికి ఎంపీడీవో సత్తయ్య, మైలార్‌దేవరంపల్లికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎన్.రవికుమార్, నారాయణపూర్‌కు ఎంపీవో నాగరాజు, పాతూ రుకు ఆర్‌ఐ (రెవెన్యూ) నరేశ్, పీలారం గ్రామమమమమమమానికి ఆర్‌డబ్ల్యూఎస్ అనంత్‌రెడ్డి, పీరంపల్లికి ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నవీన్, పెండ్లిమడుగుకు ఏఈవో అనిల్‌కుమార్, పులుమద్దికి డిప్యూటీ సీఈ వో సుభాషిణి, పులుసుమామిడికి వ్యవసాయాధికారి జ్యోతి, రాళ్ల చిట్టంపల్లికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి, సర్పన్‌పల్లికి ఏపీఎం లక్ష్మణ్, సిద్దులూర్‌కు డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎర్రవల్లికి ఇరిగేషన్ ఏఈ వరప్రసాద్, జైదుపల్లి గ్రామానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీలను నియమించారు.

సంక్షేమ ఫలాలు పేదలకు అందాలి : ఎమ్మెల్యే

తాండూరు రూరల్, జనవరి 31 : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందేలా అధికారులు కృషి చేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని స్త్రీ శక్తి భవనంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఆడపిల్ల పెండ్లి చేసేందుకు తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా ఉండేదని తెలిపారు. గత ప్రభుత్వం ఆడపిల్లల పెండ్లిళ్ల కోసం రూ.లక్షా 116 ఇచ్చిందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తులంబంగారంతోపాటు రూ.లక్షా 116 ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. 253 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అనితాగౌడ్, వైస్ ఎంపీపీ స్వరూప, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీవో సుదర్శన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ ఉన్నారు.

ఓగిపూర్‌లో పంచాయతీ కార్యాలయం ప్రారంభం

తాండూరు మండలంలోని ఓగిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పద్మమ్మను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు ఉన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

బండవెల్కిచర్ల గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, జనవరి 31: ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్లలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు గ్రామ పంచాయతీల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, ఎంపీటీసీ జ్యోతి శ్రీనివాస్, తహసీల్దార్ అబీబ్‌హైమద్, బ్లాక్ 2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, పార్టీ నాయకులు గోపాల్‌నాయక్, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాధంలో మృతి చెందడంతో అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే బుధవారం వారి కుటుంబాన్ని మరోసారి కలిసి పరామర్శించారు. బండవెల్కిచర్ల గ్రామ సర్పంచ్ అయిన లక్ష్మారెడ్డి భార్య శిరీషలక్ష్మారెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి తాను అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు

దోమ, జనవరి 31: మండల పరిధిలోని దొంగఎన్కెపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సర్పంచ్ అశోక్‌రెడ్డితో కలిసి మంగళవారం రాత్రి శంకుస్థాపన చేశారు అలాగే క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించి తన సొంత గ్రామంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. దొంగఎన్కెపల్లి గ్రామం పేరును గెజిట్‌లో సంజీవనగర్‌గా మార్పి స్థానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ, పీఏసీఎస్ డైరెక్టర్ యాదవరెడ్డి, ఎంపీటీసీ జంగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు శాంతకుమార్, అనంతయ్య, వార్డు మెంబర్లు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

తాండూరు రూరల్, జనవరి 31 : : తాండూరు మండలం, ఐనెల్లి గ్రామ సమీపంలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న వంట మనిషి, నైట్ వాచ్‌మన్‌లకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవో వెంకటయ్యగౌడ్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. వంట మనిషి పోస్టుకు 7వ తరగతి పాసై ఉండడంతోపాటు అనుభవం ఉండాలని తెలిపారు. నైట్ వాచ్‌మన్ కోసం 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలంటే స్థానిక మండల వాసులై ఉండాలని ఆయన కోరారు. దరఖాస్తు చేసుకునే వారి వయసు 18 నుంచి 45 ఏండ్ల మధ్య ఉండాలని తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంఈవో కార్యాలయంలో ఇవ్వాలని ఆయన కోరారు.

ఎంపీ రంజిత్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందాం

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

మర్పల్లి, జనవరి 31: అందరికీ అందుబాటులో ఉండే ఎంపీ రంజిత్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. బుధవారం మండలంలోని నర్సాపూర్ పెద్ద తండా, చిన్న తండాకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి రంజిత్ రెడ్డిని భారీ మెజా ర్టీతో గెలిపించుకుందామన్నారు. అనంతరం కొంషట్‌పల్లి, పంచలింగాల్, నర్సాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంధోత్సవాల పోస్టర్ విడుదల

కొడంగల్, జనవరి 31 : సంగారెడ్డి జిల్లా సదాశివపేట నియోజకవర్గంలోని పెద్దాపూర్ జకీర్‌నగర్‌లోని హజ్రత్ సోఫీ మజీద్ పాషా ఖాద్రి సత్తారి సజ్జద్ నషీన్ బర్గాహే ఆధ్వర్యంలో వెలసిన హజ్రత్ మౌలానా సోఫీ సజిద్ పాషా ఖాద్రి సత్తారి రహమతుల్లాలై గంధోత్సవాలు ఈ నెల 3, 4, 5, 6 తేదీల్లో జరుగనున్నట్లు మాజీ ఉప సర్పంచ్ గౌసన్ తెలిపారు. బుధవారం స్థానిక మసీదులో కార్యక్రమంలో వసీం, షాకీర్, రహమత్‌ఖాన్, ఆమెర్‌ఖాన్, యూసుఫ్, అబ్దుల్ ఖాదర్, ఖాసీం, జాంగీర్, హది పాల్గొన్నారు.

సన్మానం...

నవాబుపేట, జనవరి 31: సర్పంచుల పదవీ కాలం ముగియడంతో బుధవారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రావుగారి వెంకట్‌రెడ్డిని యెల్లకొండ గ్రామస్తులు, సెక్రటరీ సన్మానించారు. కార్యక్రమంలో సెక్రటరీ వెంకట్‌లక్ష్మి, ఉప సర్పంచ్ మానసాప్రకాశ్, వార్డు మెంబర్లు ప్రభాకర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి చేశా..

తాండూరు రూరల్, జనవరి 31 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని తాండూరు మండలంలోని బిజ్వార్ సర్పంచ్ ద్యావరి నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు నరేందర్‌రెడ్డి సర్పంచ్ పదవీ వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు.

సీఎస్‌సీ సెంటర్ ప్రారంభం

కులకచర్ల, జనవరి 31 : గ్రామస్తులు సీఎస్‌సీ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఘనాపూర్ సర్పంచ్ విజయలక్ష్మీవేణుగోపాల్‌గౌడ్ అన్నారు. బుధవారం కులకచర్ల మండల పరిధిలోని ఘనాపూర్‌లో సీఎస్‌సీ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సెర్ప్ సీసీ శ్రీనివాస్, గ్రామ పెద్దలు హన్మంత్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, రాములు, శిరీశారాఘవేందర్‌గౌడ్, సత్యమ్మ, శ్రీనివాస్, మొగులయ్య, బీరయ్య, నర్సింహులు, రాములు, వీఏవో చంద్రయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు అందజేత

కులకచర్ల, జనవరి 31 : మండల పరిధిలోని దాస్యనాయక్‌తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్, వరల్డ్‌హ్యూ మన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ నేషన్‌వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్‌నాయక్ నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్త పాసుపుస్తకాలు ఇవ్వాలి

కులకచర్ల, జనవరి 31 : చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామ పరిధిలోని 208 సర్వే నంబర్‌లోని అసైన్డ్ భూమికి సంబంధించి రైతులకు కొత్త పాసుపుస్తకాలు మంజూరు చేయాలని మందిపల్ గ్రామస్తులు తహసీల్దార్ ప్రభుకు వినతిపత్రం అందజేశారు. మందిపల్ గ్రామ పరిధిలోని 208 సర్వే నంబర్‌లోని భూమికి పాత పాసు పుస్తకాలు ఉన్నాయని కొత్త పుస్తకాలు ఇవ్వలేదని, సర్వే చేయాలని చెప్పినా ఇప్పటివరకు సర్వే నిర్వహించలేదన్నారు. 208 సర్వే నంబర్‌లో ఉన్న భూమికి కొత్తపాసు పస్తకాలు అందజేసి సర్వే నిర్వహించాలని మందిపల్ సర్పంచ్ మతం ప్రమీలాచంద్రశేఖర్ కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ నాయకులు మతం రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నివారణపై అవగాహన

గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్యురాలు డాక్టర్ మాధురి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్

కులకచర్ల, జనవరి 31 : కుష్టువ్యాధి నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మాధురి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్ అన్నారు. కుష్టువ్యాధి నివారణ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13 వరకు కుష్టువ్యాధి నివారణ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్టువ్యాధిగ్రస్తులకు ప్రభుత్వాసుపత్రి ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ రత్నలత, సూపర్‌వైజర్స్ విజయలక్ష్మి, యాదమ్మ, స్టాఫ్ నర్స్ సాజన్, ఏఎన్‌ఎం జంగమ్మ సిబ్బంది చంద్రకళ, సిరాజ్ పాల్గొన్నారు

ఉచిత కంటి వైద్య శిబిరం

కులకచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ జిల్లా అధికారి కృష్ణ ఆదేశానుసారం శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి జవహర్, సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన యాత్రకు విద్యార్థులు

కొడంగల్, జనవరి 31 : మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మహబూబ్‌నగర్‌లోని పిల్లల మర్రి, మయూరి పార్క్, మన్యం కొండలోని పిస్తాహౌస్ ప్రాంతాలను తిలకించేందుకు బుధవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్ మాట్లాడుతూ.. విద్యతో పాటు విద్యార్థులకు ఇతర ప్రాంతాలపై అవగాహన ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పోయిన సెల్‌ఫోన్లు అప్పగింత

మర్పల్లి, జనవరి 31: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు తమ సెల్‌ఫోన్లు పోయాయని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వాటిని గుర్తించి బాధితులకు అందజేసినట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని దార్గులపల్లి, పంచలింగాల్, బుచన్‌పల్లి గ్రామాలకు చెందిన వారు కొన్ని రోజుల క్రితం తమ సెల్‌ఫోన్లు పోయాయని పీస్‌లో ఫిర్యాదు చేయగా.. సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి వారికి ఫోన్లను అందజేశామన్నారు. పోయిన ఫోన్లను అప్పజెప్పినందుకు వారు సంతోశం వ్యక్తం చేశారు..

డీసీఎంఎస్ ఎరువుల విక్రయ కేంద్రం మార్పు

పరిగి, జనవరి 31: పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని బహర్‌పేట్‌లోని పౌర సరఫరాల కాంప్లెక్స్‌కు మార్చామని మండల వ్యవ సాయాధికారి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. తాత్కాలికంగా ఎరువుల విక్రయ కేంద్రాన్ని మార్చాంఈ విషయాన్ని రైతులు గమనించి బహర్‌పేట్ గోదాములో ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు

గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై పోలీసుల దాడులు

పరిగి టౌన్, జనవరి 31 : అక్రమంగా నిల్వ ఉంచి గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నట్లు పక్కా సమాచారం తెలుసుకున్న ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేసి 16 సిలిండర్లను స్వాధీనం చేసుకున్న ఘటన బుధవారం పరిగిలో జరిగింది. ఎస్‌వోటీ ఎస్సై తన సిబ్బందితో కలిసి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న కృష్ణకుమార్ ఇంటిపై దాడి చేసి కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న గ్యాస్ సిలిండర్లను స్థానిక పోలీసులకు అప్పగించారు.

వివాహిత ఆత్మహత్య

పూడురు, జనవరి 31 : చన్గోముల్ పోలీస్టేషన్ పరిధిలో బుధవారం ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై గిరి తెలిపిన వివరాలు.. పూడురు మండల పరిధిలోని మన్నెగూడ గ్రామానికి చెందిన ఎర్ర బాలయ్య, ఎర్ర అందాలు భార్యాభర్తలు. వీరికి ముగ్గురు సంతానం. రెండో కూతురును అదే మండలంలోని గొంగుపల్లికి చెందిన ఎర్రోళ్ల వెంకటేష్‌కు ఇచ్చి వివాహం చేశాడు. భార్యాభర్తల మధ్య అన్నం వడ్డించమని గొడవ జరగడంతో ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసింది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం వికారాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. మైనర్ బాలికకు వివాహం చేసిన కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ శేఖర్ గౌడ్, జడ్పీటీసీ ధారాసింగ్

పెద్దేముల్, జనవరి 31: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని డీఎస్పీ శేఖర్ గౌడ్, జడ్పీటీసీ ధారాసింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేద విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఆటలు ఎంతో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, లొంక నర్సింహులు, గోపాలకృష్ణ, కుమార్ సేట్, డీవై నర్సింహులు, రియాజ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రవిశంకర్, శంకర్, అక్కమాదేవి, ఎక్బాల్, ముజీబ్, నజీరొద్దీన్, విద్యాసాగర్, పీడీ రాధాకృష్ణ, రాజు, రాజశేఖర్, రవీందర్, ప్రశాంత్ రెడ్డి, గోపిక, జ్యోతి, సీనియర్ నాయకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ధారూరు, జనవరి 31 : పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పశుసంవర్ధక శాఖ విశ్రాంత అధికారి డాక్టర్ పున్నయ్య అన్నారు. బుధవారం ధారూరు మండల పరిధిలోని నాగుసాన్‌పల్లి, నాగారం గ్రామాల్లో శ్రీసత్యసాయి సేవా సమితి కేరెళ్లి పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించి పశువులకు ఉచితంగా చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుసంవర్ధక శాఖ నుంచి ప్రభుత్వం అందించే పశువుల పునరుత్పత్తి కార్యక్రమాలను సకాలంలో ఉపయోగించుకొని పాల దిగుబడి పెంచుకోవాలని, రైతులు ఎక్కువ శ్రద్ద చూయించి పశువులను పెంచాలని సూచించారు. గాలికుంటు టీకాలను ప్రతి ఆరు నెలలకోసారి వేయించాలని సూచించారు.
ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ సాధన, నాగసముందర్ డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ పద్మాకర్ రావు, డాక్టర్ శ్రీకర్ రెడ్డి, డాక్టర్ హాథిరామ్, పశు సంవర్ధక శాఖ పారా మెడికల్ సిబ్బంది శ్రీ సత్యసాయి సేవా సంస్థలు సేవాదల్ సభ్యులు నరేశ్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్ట తూముకు లీకేజీ.. మరమ్మతులు చేపట్టాలని వినతి



కొడంగల్, జనవరి 31: మండలంలోని హస్నాబాద్ గ్రామ పెద్ద చెరువు తూము లీకేజీకి గురై నీరు వృథాగా పోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం రైతులు ఇరిగేషన్ డీఈ కిరణ్‌ను కలిసి తూము లీకేజీ అవుతుందని మరమ్మతులు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. సమాచారం మేరకు డీఈ చెరువు కట్టను సందర్శించి పరిశీలించారు. నీటి స్థాయిని పెంచుకునే ప్రయత్నంలో తూము వద్ద బోల్ట్ దెబ్బతిన్నదని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి ప్రమాదం లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రెండు రోజుల్లో తూపు లీకేజీ మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు.



వికారాబాద్, జనవరి 31: వికారాబాద్ జడ్పీ బాలుర పాఠశాలలో ఆఫీసు సబార్డినేట్ మల్లేశం పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మంజులా రమేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మల్లేశం చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మల్లేశం దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, హెచ్‌ఎం శ్రీహరి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ షరీఫ్, కౌన్సిలర్ మురళి, నాయకులు రమేశ్‌నాయక్, సర్ఫరాజ్, దీపు, సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడి పదవీ విరమణ

వికారాబాద్, జనవరి 31 : బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కొండా బాలకృష్ణారెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డిని సన్మానించారు. అనంతరం అయోధ్య ప్రసాదాన్ని నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజు, నాయకులు నవీన్, పాండుగౌడ్, సుచరిత, రాజు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

పరిగి టౌన్, జనవరి 31 : ఫిబ్రవరి 16న జరిగే ఆశవర్కర్ల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ కోరారు. బుధవారం పరిగిలో ఆశావర్కర్ల సమ్మె పోస్టర్‌ను ఆశవర్కర్లతో కలిసి విడుదల చేశారు. ఆశవర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.3 వేలు చెల్లిస్తుందన్నారు.

గుర్తింపు కార్డుల పంపిణీ

తాండూరు రూరల్, జనవరి 31: తాండూరు మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం పీఆర్టీయూ మండల శాఖ నాయకులు 200 మంది ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాని కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు జయపాల్‌రెడ్డి, రాంనర్సింహారెడ్డి, నాగప్ప, నర్సిరెడ్డి, కిష్టప్ప, ప్రభాకర్ చారి, శ్రీనివాస్‌గౌడ్, బాల్‌రాజ్ ఉన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

దోమ, జనవరి 31 : దళితబంధు సాధన సమితి సభ్యులు మండల అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం దళితబంధు నిధులను విడుదల చేయాలని దోమ ఎంపీడీవో జయరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి కోసం గత ప్రభుత్వం తీసుకొచ్చిన దళితబంధు పథకాన్ని కొనసాగించేలా ప్రతిపాదనను కలెక్టర్ కార్యాలయానికి పంపాలని వారు కోరారు. కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి కోకన్వీనర్ దత్తు, దళితబంధు సభ్యులు అంజిలయ్య, రమేశ్, కృష్ణయ్య, నర్సింహులు, యాదయ్య, నరేశ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వికారాబాద్, జనవరి 31: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్‌లతో కలిసి తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అమరేందర్ కృష్ణ, జిల్లా అధ్యక్షుడు ఎండీ అక్బర్, కార్యదర్శి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, కార్యవర్గ సభ్యుడు సతీశ్‌కుమార్ లతో పాటు ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, సహాయ అధ్యక్షులు, కార్య నిర్వాహక కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కులకచర్ల, జనవరి 31 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను బుధవారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, మండల అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, గౌరవాధ్యక్షుడు శావుకు రమేశ్, చౌడాపూర్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మండల విద్యాధికారి అబీబ్‌హైమద్, సర్పంచ్ లక్ష్మీఆనంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, గోపాల్, మొగులయ్య, విజయేందర్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE
The general public are hereby informed that our client Sri Pole Janardhan, S/o. Late Pole Jagannadham, R/o. H.No. 3-3-68, Near Masjid Lane, L.B.Nagar, Hyderabad-500 074, intends to purchase Plot i.e., **Plot No.277, admeasuring 240 Sq.Yards or 200 Sq.Mtrs. in Sy.No. 95/2, situated at Injapur Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District** from its lawful owner Smt. G.Padma, W/o. G.Sathyanarayana, R/o. H.No. 242/1/8, GBR Towers, Chaithanyapuri, Saroornagar, R.R. District who having acquired her title through a Reg.Sale Deed bearing Doc.No. 7876/1992, Dated 15-07-1992 as such having paid substantial amount as advance sale consideration and further intending to transfer of said property in due course.
Therefore, the general public are hereby informed that if any person/persons having any claim/objection whatsoever in respect of the above said purchase of property i.e., **Plot No. 277, admeasuring 240 Sq.Yards or 200 Sq.Mtrs. in Sy.No. 95/2, situated at Injapur Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District** may put forth the same with the undersigned within Seven (7) days from the date of this publication along with documentary proof. If no claims are received, our clients shall proceed with the sale transaction/sale deed and no claims shall be entertained thereafter.
E. AMARENDER, Advocate
O/o. 2-3-692/1/D/68/B, Durga Nagar, Amberpet, Hyderabad-013,
Cell No. 9700575500, 9395559899.